# గరుడ ధాత్రి

GARUDA TELUGU NEWS

RNI : APTEL/2021/80255

GARUDA DHATRI DAILY తెలుగు దిన పత్రిక

పబ్లిషర్ తిరుపతి | సంపుటి :05 సంచిక : 281 పేజీలు :08 | ఆదివారం అక్టోబర్ 19 2025






## దళారీలను నమ్మి మోసపోవద్దు

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

2

## ప్రశాంత్ కిశోర్‌పై రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ప్రశంసల జల్లు

2

-బీహార్ ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ కొన్ని సీట్లు గెలుస్తుందని జోస్యం

-పెద్ద పార్టీలు విస్మరించిన సమస్యలను పీకే లేవనెత్తుతున్నారని వ్యాఖ్య

-జయప్రకాశ్ నారాయణ్, లోహియాల ఉద్యమాలతో పోలిక



## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

-: మంత్రి నారాయణ

-రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామన్న నారాయణ

-సూపర్ జీఎస్టీ వల్ల రాష్టానికి రూ. 8 వేల కోట్ల నష్టం వస్తోందన్న వెల్లడి

-గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ



2



## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

: మంత్రి నాదెండ్ల మనోహర్

-రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల

-ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక

-గోనె సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు

-దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ

-పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు

-రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

-: రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

-లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి

-ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్

-భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య

2



## పెట్టుబడులే రాష్ట్రానికి ఇచ్చే దీపావళి కానుక

ఏపీ యువతకు అవకాశాలు కల్పించడమే ప్రధాన అజెండా

యూనివర్సిటీల అధిపతులు, ప్రముఖ కంపెనీల సీఈఓలతో సమావేశం

సీఫుడ్ ఎగుమతిదారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు

ఆస్ట్రేలియాలోని తెలుగు కమ్యూనిటీతో భేటీ కానున్న లోకేశ్



ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే.

ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం.

అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి. ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.

## బీజేపీ ఏ ఒక్క మతానికో పరిమితం కాదు: -మాధవ్

-బీజేపీకి ఒక మతాన్ని ఆపాదించడం సరికాదన్న మాధవ్

-సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనం అనేది తమ నినాదం అని వెల్లడి

-సమాజంలో వివక్షకు గురైన వర్గాల గౌరవాన్ని పెంచుతామన్న మాధవ్



2

బీజేపీని కేవలం ఒక మతానికి చెందిన పార్టీగా చూడటం సరికాదని ఆ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ స్పష్టం చేశారు. తిరుపతిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీపై కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. "సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనం అనేవే మా నినాదాలు" అని ఆయన తేల్చిచెప్పారు.

## సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం

కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి

ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా, కొందరు అధికారుల పనితీరులో మార్పు రావడంలేదంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావొద్దని హితవు పలికారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని ఆయన అన్నారు.

ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు.



కీలకమైన ఫైళ్లు, పనులు ఎక్కడా నిలిచిపోకూడదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టేందుకు వెంటనే కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇక నుంచి అధికారులు ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు.

## దీపావళి వేడుకలు జరుపుకోవద్దు...

-పార్టీ నేతలకు హీరో విజయ్ ఆదేశం



2

# బంగారుపాళ్యం మండలం ప్రజలకు బంగారుపాళ్యం పోలీసు వారి ప్రత్యేక విజ్ఞప్తి..



బంగారుపాలెం గరుడ దాత్రి న్యూస్ అక్టోబర్ 18
 దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకునేందుకు ముఖ్య నిబంధనలు - తప్పనిసరిగా పాటించాల్సినవి.పటాకులు కాల్చేటప్పుడు చిన్నపిల్లలకు పెద్దవాళ్లు పక్కన ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గడ్డివాములు, పశువుల పాకలు, పెట్రోల్ బంక్‌ల దగ్గర పటాకులు కాల్చవద్దు. పటాకులు కాల్చేటప్పుడు కాటన్ డ్రెస్సులు నూలు దుస్తులు మాత్రమే ధరించాలి. బాణసంచా అక్రమ విక్రయాలు లేదా నిల్వలకు సంబంధించిన సమాచారం తెలిస్తే, వెంటనే డయల్ 100 లేదా 112 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు.టపాకాయలు కాల్చేటప్పుడు మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి పిల్లల భవిష్యత్తులను కాపాడుకోండి.అలాగే మండల పరిషత్ ప్రాంతాల్లో వాగులు వంకలు నిండాయి కాబట్టి. మీ పిల్లలకు వాగులు వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకువలి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు కే. శ్రీనివాసులు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ బంగారుపాళ్యం పిఎస్

# కొత్త వ్యక్తుల మాయమాటలకు మోసపోకండి - న్యాయమూర్తి లిఖిత

పలమనేరు, అక్టోబర్, 18( గరుడ ధాత్రి న్యూస్ ) : పలమనేరు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ గారి ఆదేశాల మేరకు గంగవరం మండలం జి.ఎల్.ఎన్ ఫారం, హై స్కూలు నందు సైన్స్ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో జూనియర్ సివిల్ న్యాయమూర్తి లిఖిత మాట్లాడుతూ... బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా విద్యను అభ్యసించాలని తెలిపారు. బాల్య వివాహాలు,ఉమెన్ ట్రాఫికింగ్ గురించి, ప్రస్తుతం ఉన్న యూట్యూబ్లో, ఫేస్బుక్లలో కొత్త పరిచయమైన వ్యక్తులతో సన్నిహితంగా ఉండడం సరికాదు అని తెలిపారు. పిల్లలకు ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్ గురించి క్లుప్తంగా వివరించారు. కొత్త వ్యక్తులు పరిచయమైనప్పుడు వాళ్ళ యొక్క మాయమాటలకు ఆశపడి భవిష్యత్తును నాశనం చేసుకోకండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్. భాస్కర్, సీనియర్ న్యాయవాది ఆరిఫుల్లాఖాన్, గంగవరం మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, హై స్కూల్ హెచ్.ఎం. విజయకుమార్, ఉపాధ్యాయులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# అమూల్ డైరీలో పాలు వేసే అక్క చెల్లమ్మలకు దసరా మరియు దీపావళి సందర్భంగా బోనస్ విడుదల చేసిన అమూల్ డైరీ యాజమాన్యం...

**పాడిరైతులకు దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన**

**పార్లపల్లి ప్రకాష్ మరియు వారి సతీమణి సావిత్రి...**





రామసముద్రం:-(గరుడ ధాత్రి)
రామసముద్రం మండల కేంద్రం నందు అమూల్ డైరీ లో పాలు పోసే అక్కా,చెల్లెమ్మలకు డైరీ సెక్రటరీ పార్లపల్లి సావిత్రి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.సావిత్రి మాట్లాడుతూ అమూల్ డైరీలో పాలు పోసే ప్రతి అక్కకు,చెల్లెమ్మకు ఈ దసరా దీపావళి కానుక అమూల్ డైరీ వారు విడుదల చేయడం బోనస్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. అమూల్ డైరీ గత సంవత్సరం అక్టోబర్ 2024 నుండి సెప్టెంబరు 2025 వరకు ఈ బోనస్ వర్తిస్తుందన్నారు.
 దసరా దీపావళి పండుగ నాడు, మొత్తం లాయల్టీ ఇన్సెంటివ్ మొత్తం.ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య,ఉమ్మడి చిత్తూరు జిల్లా,కడప,శ్రీ సత్యసాయి, అనంతపురం తిరుపతి జిల్లాల్లోని415 గ్రామాల 6,039 మంది రైతులకు రూ. 72.30లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేయబడిందన్నారు .అక్టోబర్ 2024 నుండి సెప్టెంబరు 2025వరకు 183 రోజుల కనీస పాలు పోయడం రేట్ చార్ట్ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న రైతులకు 0.50పైసా లీటర్ లాయల్టీ ఇన్సెంటివ్ వారి బ్యాంక్ ఖాతాలో విడుదల చేయబడింది.పాడి మహిళా రైతులు పాడి రైతులు డైరీ దగ్గర ఆనందం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు దసరా -దీపావళి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన రామసముద్రం అమూల్ డైరీ సెక్రటరీ సావిత్రి

# సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

 : కార్వేటి నగరం (గరుడ దాత్రి): కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి రాజు, ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి, రాజేంద్రరెడ్డి,కోశాధికారులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్,జనరల్ సెక్రటరీలు, సుబ్బరాయల్ యాదవ్ సంతానం, ప్రతీత్,ఆర్గనైజింగ్ సెక్రటరీలుబాబు రెడ్డి, మునస్వామి,రమేష్ బాబు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మట్టి దీపాలతో స్వచ్ఛ దీపావళి జరుపుకుందాం.

**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు.**

కుప్పం,అక్టోబర్ 18 (గరుడ ధాత్రి న్యూస్): మట్టి దీపాలతో స్వచ్ఛ దీపావళి జరుపుకుందామని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కుప్పం మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగులు ముందస్తుదీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మున్సిపల్ సిబ్బందితో కలిసి స్వచ్ఛ దీపావళి జరుపుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, కుప్పం ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు దీపావళి పండుగ రోజున మట్టితో చేసిన గిన్నెలతో నూనె పోసిన దీపాలు వెలిగించి వాతావరణ కలుషితం తగ్గించే విధంగా స్వచ్ఛ దీపావళి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి అవేర్నెస్ కార్యక్రమాలు చేపడుతూ, పథకాలు మీది చెత్త మాది అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి,వారిలో చైతన్యం తీసుకో రావడం వల్లనే కుప్పం మున్సిపాలిటీకి స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డు దక్కించుకోగలిగిందని పలువురు పేర్కొనడం గమనార్హం

## ప్రసన్న వెంకటేశ్వర స్వామికి కటి హస్తం అభయహస్తం విరాళం



వడమాలపేట గరుడ ధాత్రి న్యూస్....
 అప్పలాయగుంట వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి మూడు లక్షల యాభై వేల రూపాయలు విలువచేసే కటి హస్తం, అభయ హస్తం తిరుపతి మోహన్ లావణ్య దంపతులు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. సుమారు మూడున్నర లక్ష విలువ గల, 1.624 కేజీల వెండితో తయారుచేసిన కటి హస్తం అభయ హస్తం బంగారం తాపడం వేసి స్వామివారికి బహుకరించారు. ఆలయ అధికారి వేణుగోపాల్ రాజు చేతులు మీదగా అందజేశారు .అనంతరం స్వామివారిని మూలమూర్తి దర్శించుకున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మందికి జరిమానాలు-సీ.ఐ బాబీ



 నాయుడుపేట)
 నాయుడుపేట పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మంది పై కేసుల నమోదు చేయడంతో నాయుడుపేట సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జరిమానాలు విధించినట్లు నాయుడుపేట పట్టణ సిఐ బాబి తెలిపారు.ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26 మందికి రెండు లక్షల అరవై వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు.మరోసారి మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష పడుతుందని సిఐ బాబి అన్నారు.వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.





# ప్రపంచవ్యాప్తంగా కుప్పంకు బ్రాండ్ తీసుకువచ్చిన చంద్రబాబు.

**- మల్లప్ప కొండ వద్ద ద్విచక్ర వాహనాల రేస్ ను ప్రారంభించిన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.**

**- మల్లప్ప కొండ వద్ద రేస్ స్పోర్ట్స్ కు బ్రాండ్ తీసుకువచ్చేందుకు కృషి.**

కుప్పం,అక్టోబర్ 18 (గరుడ ధాత్రి న్యూస్):
 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచంలోనే కుప్పంకు బ్రాండ్ పేరు తీసుకువచ్చారని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి పొలిటికల్ చైర్మన్, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శనివారం కుప్పం నియోజకవర్గం, గుడిపల్లి మండల పరిధిలోని మల్లప్ప కొండ వద్ద కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో వంశీ మెర్ల వారు రేస్ టు ది క్లౌడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జండా ఊపి ప్రారంభించారు. స్వయంగా ఆయన వాహనాన్ని కూడా నడిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుప్పం నియోజక వర్గం మల్లప్పకొండ వద్ద స్పోర్ట్స్ రేసింగ్ కు ఓ బ్రాండ్ తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణి, శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఉదయ్ కుమార్ నాయుడు, శెట్టిపల్లి సర్పంచ్ రీటా ఎల్లప్ప, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు ఆస్ట్రేలియా హై కమిషనర్ ఆహ్వానం.

**- 19 నుండి 24 వరకు నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటన.**

**- ఆస్ట్రేలియాలో వివిధ యూనివర్సిటీల సందర్శన.**




కుప్పం,అక్టోబర్ 18 (గరుడ ధాత్రి న్యూస్):
రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేడు 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. మంత్రి నారా లోకేష్ ను ఆస్ట్రేలియాలో పర్యటించాల్సిందిగా ఆస్ట్రేలియా హై కమిషనర్ ఆహ్వానం పంపారు. ఈ ఆహ్వానం మేరకు మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా లో పర్యటనకు ఆదివారం బయలుదేరుతున్నారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థిక అభివృద్ధి రంగాలలో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాం లో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ఐటీ విద్య ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం పంపింది. ఈ పర్యటనలో మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని వివిధ యూనివర్సిటీలను సందర్శించనున్నారు. అధునాతన విద్యావిధానాలపై ఆయన అధ్యయనం చేయనున్నారు. విశాఖలో జరిగే సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ నిర్వహించనున్నారు.

# బొడ్డేపల్లి వారి సౌజన్యంతో ఆలయంలో అన్న ప్రసాద వితరణ

కోట అక్టోబర్ 18 (గరుడ ధాత్రి న్యూస్).
మండల కేంద్రమైన కోట పంచాయతీలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడవ శనివారం అయిన నేడు విద్యానగర్ వాస్తవ్యులైన బొడ్డేపల్లి గణేష్ ,వెంకటేశ్వర్లు కుటుంబ సౌజన్యంతో అన్న వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సజావుగా నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామి వారిని పూలతో అలంకరించి భక్తి పారవశ్యంతో గణేష్ ఆధ్వర్యంలో భజన కీర్తనలు ఆలపించిన తరువాత స్వామివారికి నైవేద్యం పెట్టిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. సుమారు 150 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం అంతాఆలయకార్యనిర్వాహకులైన విశ్రాంత ఉపాధ్యాయులు సిద్దేశ్వర రావు పర్యవేక్షణలో కార్యక్రమం సజావుగా ముగిసింది. ఈ సందర్భంగా సిద్దేశ్వర రావు మాట్లాడుతూ 2022 నుండి అన్న ప్రసాద వినియోగ కార్యక్రమం పలువురు దాతల సౌజన్యంతో ప్రతిశనివారంనిరంతరాయంగా జరుగుతుందన్నారు . మాసంలోమొదటి శనివారం తమ కుటుంబం తరపున, రెండవ శనివారం కోట మాజీ సర్పంచ్విశ్రాంతప్రధానోపాధ్యాయులైన కోట రాఘవరావు సౌజన్యంతోను , కార్యక్రమం సజావుగానిర్వహింపబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తమంత తానుగా ముందుకు వచ్చి నిధులు సమకూరుస్తున్న ప్రతి భక్తునికి సిద్దేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు



# స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం విరివిగా మొక్కలు నాటుదాం

### -వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచాలి :

### -స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి మనమందరం కాలుష్యం లేకుండా పర్యావరణాన్ని కాపాడాలి: -జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ .

తిరుపతి , అక్టోబర్ 18: స్వర్ణ ఆంద్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వర్ణ ఆంద్ర స్వచ్ఛ ఆంధ్ర పై అందరిచేత ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ చేపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల కార్యక్రమం %--% స్వచ్ఛమైన గాలి %-% కాలుష్య రహిత నగరం%--% అనే థీమ్‌తో ప్రారంభమవుతుందన్నారు . ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంద్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా నేడు తిరుపతి నగరపాలక సంస్థ అధ్వర్యంలో నెహ్రు మునిసిపల్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన "స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్రలో నందు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ను నిర్వహించి స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం కొరకు శుభ్రమైన గాలిని ఉపయోగించండం కోసం మరిన్ని చెట్లను పెంచాలని అప్పుడే స్వర్ణ ఆంద్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముందుకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచె విదానాన్ని అవలంభించుకోవాలని తెలిపారు. దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి వార్డులో క్రాకర్ పొల్యూషన్ తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలనన్నారు. స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి అని ఈ దీపావళికి మనమందరం పర్యావరణ అనుకూలమైన దీపాలు మరియు కొవ్వొత్తులను ఉపయోగించుకోవాలని, కాలుష్య నివారణ దిశగా ప్రజలు ముందుకు వెళ్ళాలని తెలిపారు. ప్రతి ఒక్కరు దగ్గరగా ప్రదేశాలకు వాహనముల ద్వార కాకుండా నడక ద్వార వెళుట వలన కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చాన్నారు.

స్థానిక తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ "స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రత పాటించడం అత్యంత అవసరమైందని ప్రతి నెల మూడవ శనివారం పర్యావరణహిత కార్యక్రమాలు నిరంతరంగా జరుగుతున్నాయన్నారు. గత ఆరు నెలలుగా ప్రజల, ఉపాధ్యాయుల, అధికారులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి," అని తెలిపారు. "గత నెలలో పార్కు ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటడం వంటి చర్యల ద్వారా పరిశుభ్రమైన గాలి వాతావరణం సృష్టించడమే మా లక్ష్యం. ఈ నెల కార్యక్రమం '%జశ్రీముఅ ాాఅతీ – ాశీశ్రీశ్రీబ్‌అశీఅ ఖీతీవవ జ఑఻%' అనే థీమ్‌తో ప్రారంభమవుతోంది. గాలి కాలుష్యం తగ్గించడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను తీసుకోవాలని సూచించారు. "మంచి గాలి ఉన్నచోటే ఆరోగ్యం ఉంటుంది. నేడు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే మనందరం చెట్లు నాటాలని గౌరవ ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రివర్యులు లోకేష్ గారు రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మలచాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలను ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహిస్తున్నారన్నారు. "ఈరోజు మున్సిపల్ పరిధిలో ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్ గారు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ఈ సత్కార్యానికి శ్రీకారం చుట్టారని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద ప్రతి నెల మూడవ శనివారంనాడు ఒక థీమ్ ఆధారిత అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతోందని. ఈ నెలలో '%జశ్రీముఅ ాాఅతీ –ాశీశ్రీశ్రీబ్‌అశీఅ ఖీతీవవ జ఑఻%' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

"దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం. ప్రతి వార్డులో క్రాకర్ పొల్యూషన్ తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్, నడక, సైకిల్ వంటి పర్యావరణహిత మార్గాలను ఉపయోగించాలని , చిన్న దూరాలకు కార్ లేదా బైక్ వాడకుండా నడిచి వెళ్లడం అలవాటు చేసుకోవడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చు," అని పేర్కొన్నారు. "పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలోని కొత్త భవనాల అనుమతులలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు తప్పనిసరి చేశారు. సోలార్



వినియోగం పెరగడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గి, శక్తి సంరక్షణ సాధ్యమవుతుందన్నారు. అనంతరం నెహ్రు మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను పరిశిలించి తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశిలించి దుకాణా దారులకు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్, ఎస్సీ కార్పొరేషన్ మెంబెర్ కుమారమ్మ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చు.

### -అవగాహన సదస్సులో మండలపరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు.??

సత్యవేడు



ఇండ్లపై కప్పుపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు వల్ల విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చని తిరుపతి జిల్లా సత్యవేడు మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు చెప్పారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రారంభంలో తిరుపతి చెల్లాటూరు ఇంజనీరింగ్ ఆటోమిషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సోలార్ ప్యానల్స్ జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా త్రివిక్రమరావు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల అనేక వస్తువుల ధరలు తగ్గాయన్నారు. ఇందులో భాగంగానే ఇండ్లపై ఏర్పాటు చేసుకునే సోలార్ ప్యానల్స్కు కూడా జీఎస్టీ తగ్గిందన్నారు. ఇండ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తగ్గుతుందన్

## కాణిపాకం లో వైభావంగా ప్రదోషకాల పూజ

కాణిపాకం, అక్టోబర్ 18 ( గరుడ ధాత్రి న్యూస్ ) : కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంతేశ్వర స్వామి వారి ఆలయము నందు శనివారం సాయంత్రం ప్రదోషకాల పూజ నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారి మూలవిరాట్, నందీశ్వరుడుకి ఏకకాలంలో ప్రత్యేక అభిషేకములు, ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా సిద్ధం చేయండి. -మేయర్ డాక్టర్ శిరీష

నగరంలోని ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా(మినిట్స్)ను సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులకు సూచించారు. జరగబోవు కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న మినిట్స్ పై కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన అన్ని విబాగాల అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో అన్ని వార్డులకు సంబంధించిన అభివృద్ధి పనులు తదితర వాటితో సిద్ధం చేసిన జాబితాను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రామానికంగా తీసుకుని వాటిని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. అలాగే అన్ని వార్డులకు ప్రాధాన్యతనిస్తూ జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆయా వార్డులోని కార్పొరేటర్లు ఇచ్చిన వినతులను, నగరంలో పర్యటించిన సమయంలో ప్రజలు తెలిపిన సమస్యలను, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను పరిష్కరించేలా జాబితా సిద్ధం చేశామని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులు చేసి తుది జాబితా సిద్ధం చేయాలని మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వరరావు, మేనేజర్ హాసిమ్, డి.ఈ లు, ఏసీపీ లు తదితరులు పాల్గొన్నారు



## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సంకల్పంతో చెత్తరహిత ఆత్మకూరు సాధనకు కృషి.

### -రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.

మనుబోలు. 18.10.2025.(గరుడ దాత్రి) నెల్లూరు జిల్లా ఆత్మకూరులో శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో పలు కార్యక్రమాల్లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి గుడి సమీపంలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటారు. విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీని ప్రారంభించి ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఈ వారం క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) థీమ్ తో కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఆత్మకూరులో ఉన్న డంపింగ్ యార్డ్ ను పూర్తిస్థాయిలో తొలగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. త్వరలోనే ఐదు ఎకరాల స్థలంలో నూతనంగా డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు పట్టణ ప్రజలందరూ కూడా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాల్లో భాగస్వాములై, మన నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చుకునేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్, డిటిసి చందర్, ఆర్డిఓ పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తాసిల్దార్ పద్మజ, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాణిపాకం శ్రీ స్వామి వారి సేవలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్



కాణిపాకం, అక్టోబర్ 18 ( గరుడ ధాత్రి న్యూస్ ) : కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని శనివారం రాత్రి ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని ఆలయ ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మణి నాయుడు, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్‌గా డాక్టర్ కోడిగంటి శ్రీధర్

తిరుపతి, అక్టోబర్ 18:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుగా తిరుపతికి చెందిన ప్రముఖ వైద్యులు, శ్రీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కొడిగంటి శ్రీధర్ ను బిజెపి రాష్ట్ర పార్టీ అధిష్టానం నియమించారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ డాక్టర్ శ్రీధర్ పేరును తిరుపతి జిల్లా నుండి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన రాష్ట్ర మీడియా నిపుణుల మండలి సభ్యులు డాక్టర్ కోడి గంటి శ్రీధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ పదవిని ప్రకటించడం పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, పార్టీ జాతీయ, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక తిరుపతి నగరం నుంచి తనను ఎంపిక చేసుకోవడం శుభ పరిణామంగా భావిస్తూ దేవదేవుడి ఆశీర్వచనం వల్లే తనకు ఈ పదవి వరించినట్లు భావిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఆధ్యాత్మిక నగర అభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా తన గొంతుకను ఎల్లప్పుడు వినిపిస్తానని, జిల్లా ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనే ప్రయత్నం చేస్తుంటానని పేర్కొన్నారు

# పలించిన తుడా చైర్మెన్ కృషి.

### తిరుపతి లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన బ్లుషాజ్ హొటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు.



తిరుపతి/గరుడ ధాత్రి/అక్టోబర్ 18తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి ఇటీవల ఢిల్లీలో జరిగిన %ూా=×ాజు% సమ్మిట్ లో పాల్గొని, అక్కడ వివిధ జాతీయ స్థాయి కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా %దీూఖూ్యాాా% హొటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులకు తుడా టవర్స్ లో జరుగుతున్న పనులను వివరించి, పెట్టుబడులకు సరైన ప్రదేశం అని తెలియజేశారు. తుడా టవర్స్ ప్రాజెక్ట్ తిరుపతి అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషించనుందని, ఆధునిక వసతులతో కూడిన స్మార్ట్ బిల్డింగ్ గా రూపుదిద్దేందుకు పనులను చేపడుతున్నట్టు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆ సంస్థ ప్రతినిధులు శనివారం తిరుపతి కి విచ్చేసి తుడా టవర్స్ ను పరిశీలించారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారితోను ఇతర అధికారులతోనూ సమావేశమై చర్చించారు. అభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో తమ సంస్థను పెట్టుబడులకు ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి శ్రీ శ్రీకాంత్ గారు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు,తుడా అధికారులు పాల్గొన్నారు.

## శని త్రయోదశి పూజలో పాల్గొన్న శంకర్ రెడ్డి దంపతులు.

నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లి కొండేశ్వరస్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన శని త్రయోదశి పూజలో నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమయకర్త శంకర్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో ఆలయ ఈవో లత పర్యవేక్షణలో ఆలయంలోనే నందీశ్వరునికి ప్రధాన అర్చకులు కార్తికేసన్ బృందం శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు శని త్రయోదశి పూజలు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో నందీశ్వరుని మండపం భక్తులతో కిటకిటలాడింది.



## కాంతారావు సినిమా ఉత్తమ క్యారెక్టర్ అవార్డును సొంతం చేసుకున్న ఏకాంబరం

### చిన్నారిని ఆశీర్వదించిన గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి



ఎస్ఆర్ పురం న్యూస్ : పాన్ ఇండియా మూవీ కాంతార సినిమా లో శ్రీరంగరాజపురం మండలం వెంకటాపురం పంచాయతీ పొదలపల్లి గ్రామానికి చెందిన ఏకాంబరం ఉత్తమ క్యారెక్టర్ విలన్ గా అవార్డు రావడం జరిగింది. దీంతో ఏకాంబరం తమ స్వగ్రామంలో గంగాధర నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి చేతులు మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ సినిమా రంగంలో ఉత్తమ ప్రతిభ చూపి మరిన్ని అవార్డులను సొంతం చేసుకోవాలని అన్నారు. గ్రామస్తులు సైతం ఏకాంబరం నటనను ప్రశంసించారు. అలాగే ఏకాంబరం మనవుడు0 తేజేష్ జన్మదిన వేడుకలు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి, మండల కన్వీనర్ మనీ, ఎంపీపీ సరిత జనార్ధన్, స్థానిక సర్పంచ్ విజయ, నాయకులు కాలప్ప, మహేష్,సుధాకర్, జయ, రఘు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చోరీ నేరస్తుల అరెస్ట్, రూ.25 లక్షల సొత్తు స్వాధీనం

తిరుపతి/గరుడ ధాత్రి/అక్టోబర్ 18

జిల్లాలో కొనసాగుతున్న చోరీ నేరాలను అరికట్టడంలో భాగంగా తిరుపతి క్రైమ్ పోలీసులు పెద్ద విజయాన్ని సాధించారు. ప్రయాణికుల బ్యాగులలోని బంగారు నగలను దొంగిలించే ముగ్గురు మహిళా నిందితులు, మోటార్ సైకిల్ చోరీల్లో నిమగ్నమైన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి సుమారు 230 గ్రాముల బంగారు నగలు, నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మొత్తం సొత్తుల విలువ సుమారు రూ.25 లక్షలు అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి క్రైమ్ పోలీసులు ఈ రోజు పత్రికా సమావేశం నిర్వహించారు. ఇందులో అదనపు ఎస్పీలు (క్రైమ్) నాగభూషణరావు, (శాంతిభద్రతలు) రవిమనోహరచారి పాల్గొని కేసు వివరాలను వెల్లడించారు. అరెస్టయిన మహిళా నిందితులు చిత్తూరు జిల్లా కుప్పం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎస్. జ్యోతి, వి. నందిని, ఎ. ప్రియా కాగా, వీరిపై విశాఖపట్నం, మల్కాపురం, కోడూరు, అలిపిరి, తమిళనాడు ప్రాంతాల్లో పాత కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. అలాగే మోటార్ సైకిల్ దొంగలుగా అరెస్టయిన కొండరాజు రత్తయ్య(రత్తయ్య) (ప్రకాశం జిల్లా, సి.ఎస్.పురం మండలం) మరియు కందన్ సాయి (ఆటో సాయి) (తిరుపతి పట్టణం) పై తిరుపతి, పుత్తూరు, గాజులమండ్యం, పాకాల, కార్వేటినగరం, కడప, నెల్లూరు జిల్లాల్లో పాత కేసులు ఉన్నట్లు పోలీసులు చెప్పారు.

బస్ స్టాండ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో జరుగుతున్న దొంగతనాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, సీసీఎస్ అదనపు ఎస్పీ నాగభూషణరావు పర్యవేక్షణలో, డీఎస్పీ శ్యామ్ సుందరం నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. ఇన్స్పెక్టర్లు చిన్న పెద్దయ్య, శివకుమార్ రెడ్డి, ప్రకాష్ కుమార్, ఎస్.ఐలు ప్రదీప్ కుమార్ రెడ్డి, సుబాన్ నాయక్‌లతో కూడిన బృందం పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టి, విశ్వసనీయ సమాచారం ఆధారంగా అక్టోబర్ 18 ఉదయం జయాశ్యామ్ రోడ్డులో ముగ్గురు మహిళా నిందితులను, నెహ్రూ హైస్కూల్ గ్రౌండ్ సమీపంలో ఇద్దరు మోటార్ సైకిల్ దొంగలను అరెస్టు చేసింది. వారివద్ద నుండి ఐదు చోరీ కేసులకు సంబంధించిన సొత్తులు రికవరీ చేశారు.

ఈ కేసు ఛేదనలో విశేష ప్రతిభ కనబరిచిన సీసీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఐ అభినందించారు. ఇన్స్పెక్టర్లు చిన్న పెద్దయ్య, శివకుమార్ రెడ్డి, ప్రకాష్ కుమార్, ఎస్.ఐలు ప్రదీప్ కుమార్ రెడ్డి, సుబాన్ నాయక్, ఏఎస్ఐలు మురళి, వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుళ్లు మునిరాజులు, విశ్వనాథం, రవిప్రకాశ్, వసంతకుమార్, కానిస్టేబుళ్లు మోహన్, రమేష్, దాము, నాగరాజా శెట్టి మొదలైనవారిని రివార్డులు అందజేయనున్నట్టు ఎస్పీ తెలిపారు.








# ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సోమల, అక్టోబర్ 18 ( గరుడ ధాత్రి న్యూస్ ):

సోమల మండలం పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో చెన్నైగారిపల్లి గ్రామానికి చెందిన 25 ఏళ్ల యువకుడు కె. గంగాదరం మృతిచెందాడు. పోలీసుల వివరాల మేరకు శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో గంగాదరం తన స్వంత పనిమీద స్ప్లెండర్ ప్లస్ ఏపీ 39 – ఈ ఎఫ్ –7334) మోటార్‌సైకిల్‌ను వేగంగా నడుపుతూ సోమల నుండి చౌడేపల్లి వైపు వెళ్తుండగా ఇరికిపెంట గ్రామం సమీపంలోని జయప్రకాష్ పౌల్ట్రీ షెడ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మారుతి సుజుకి డిజైర్ ( ఏపీ 40– డీకే –2906) కారును ఢీకొట్టాడన్నారు. ఈ ప్రమాదంలో గంగాదరం రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి అన్నారు . అతని ఎడమ చేయి మరియు కడుపుపై గాయాలవడంతో పాటు, చెవులు, ముక్కు, నోటి నుండి రక్తం రావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారన్నారు. అంబులెన్స్ రాకముందే అతడు మృతిచెందాడని తెలిపారు. మృతుడి తల్లి కె. రాజమ్మ ఫిర్యాదు మేరకు సోమల ఎస్ఐ శివశంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ సంఘటనకు గల కారణం అతని వేగవంతమైన, నిర్లక్ష్య డ్రైవింగ్ అని పోలీసులు తెలిపారు.

# అండర్ 17 అండర్ 14 బాలబాలికల కబడ్డీ జట్టు కు ఎంపికు

సదుం గరుడ ధాత్రి అక్టోబర్ 18



ఈనెల 17న చౌడేపల్లి మండలం చారాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పలమనేర్ డివిజన్ స్థాయి అండర్ 17 బాలుర మరియు అండర్ 14 బాలికల కబడ్డీ జట్లకు సదం జిల్లా పరిషత్ పాఠశాల చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 17 బాలుర కేటగిరిలో పదవ తరగతి విద్యార్థులు సుజిత్ మహేంద్ర నాయుడు, ధరణి, అండర్ 17 బాలికల కేటగిరిలో పదవ తరగతి విద్యార్థి జాహ్నవి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. అదేవిధంగా 14 బాలుర కేటగిరిలో 9వ తరగతి విద్యార్థి తులసి, అండర్ 14 బాలికల కేటగిరీలో 8వ తరగతి విద్యార్థి యోగ శ్రీ ,ఆరో తరగతి విద్యార్థి లిఖిత ఎంపికైనట్లు ఆయన చెప్పారు. వీరిని శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు నౌషద్ ఆలీ, భాస్కర్ తదితరులు అభినందించారు.

# నాయకుడంటే.. హాజరత్..నాయుడే.

# ఎప్పుడు ప్రజా సేవే...

మనుబోలు. 18.10.2025.(గరుడ దాత్రి) నెల్లూరు నగరంలో 33 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు హాజరత్ నాయుడు ఎప్పుడు ప్రజాసేవలోనే ఉంటారు. చిన్నపాటి తేలిక వర్షాలకు కూడా హజరత్ నాయుడు స్పందిస్తున్న తీరు నాయకుడు కాదు సేవకుడు అని నిరూపించుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గం 33వ డివిజన్ నందు గత వారం రోజులుగా పడుతున్న వర్షాల కారణంగా వెంగళరావు నగర్ ఏ బ్లాక్ నందు భారీగా నీళ్లు చేరాయి

శనివారం ఉదయం వెంగళరావు నగర్ ఏ బ్లాక్ నందు డివిజన్ టిడిపి అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు పర్యటించి డివిజన్ లోని ప్రజలను పరామర్శించారు

వెంగళరావు నగర్ ఏ బ్లాక్ నందు నీళ్లు ఎక్కువగా రావడంతో అక్కడ ఉన్నట్టుండి ప్రజలతో మాట్లాడి ఏ సమస్య వచ్చినా ఫోన్ చేయమని హజరత్ నాయుడుచెప్పారు.

అదేవిధంగా డివిజన్ టిడిపి అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు మున్సిపల్ శానిటేషన్ ఏఈ గారిని పిలిపించి వారికి శానిటేషన్ సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే వాటిని వెంటనే పరిష్కరించాలని అదే విధంగా డివిజన్లో ఉన్నటువంటి శానిటేషన్ సిబ్బందికి డివిజన్ లో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సహకారంతో

డివిజన్లో ఎప్పటికప్పుడు డివిజన్ ప్రజల సమస్యలు తెలుసుకొని వారి వద్దకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యలు చెప్పిన వెంటనే వీలైనంతవరకు వాటిని పరిష్కరించే విధంగా ముందుకు పోవడం జరుగుతుంది. తన డివిజన్ ప్రజల కోసం హాజరత్ నాయుడు ఎప్పటికప్పుడు స్పందిస్తున్న తీరు పట్ల పలువురు ఆయనను అభినందించి నాయకుడంటే హజరత్ నాయుడే అని చెప్పుకోవడం కనిపించింది.

పై కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ గారు, మరియు టిడిపి నాయకులు రంగయ్య, కో యూనిట్ ఇన్చార్జిలు



ఆనంద్, అశోక్, మరియు బూత్ ఇన్చార్జీలు, చిన్న (మస్తాన్), నాని సామ్యూల్, మరియు బూత్ కమిటీ సభ్యులు మాహిలిమ్ భాష, షఫీ, విజయ్,షఫీ మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఉంజల్ సేవలో భక్తులను కనువిందు చేసిన శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరుడు

నారాయణవనం అక్టోబర్ 18 (గరుడధాత్రి న్యూస్ ) మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పేరటాసి నెల ఐదోవ శనివారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. పేరటాసినెల ఆఖరి ఐదవశనివారం కావడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు రాష్ట్రాలకు పొంచివున్న భారీ వర్షాల గండం.

**బంగాళాఖాతంలో మరో వాయుగుండం...**

**తెలుగు రాష్ట్రాలకు పొంచివున్న భారీ వర్షాల గండం.**

మనుబోలు. 18.10.2025.(గరుడ దాత్రి)

తెలుగు ప్రజలకు మరోస్సారి వర్ష భయం మొదలయ్యింది. వాతావరణ పరిస్థితులు వర్షాలకు అనుకూలంగా మారుతుండటంతో ఈసారి ఏస్థాయిలో వర్షాలుంటాయోనని ఆందోళన మొదలయ్యింది. వర్షకాలం ముగిసి శీతాకాలం ప్రారంభమయ్యింది.అయినా తెలుగు రాష్ట్రాలను వర్షాలు వదిలిపెట్టడంలేదు. ఇప్పటివరకు అక్టోబర్ లో సాధారణ వర్షాలే కురిశాయి.కానీ ఇకపై ఆగస్టు, సెప్టెంబర్ స్థాయిలో కుండపోత వర్షాలు కురుస్తాయా అన్న భయం ప్రజలను వెంటాడుతోంది. ఎందుకంటే త్వరలోనే బంగాళాఖాతంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయి వర్షాలకు అనుకూలంగా మారతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. దీంతో మరోసారి భారీ వర్షాలు తప్పేలాలేవు. ఈ నెల (అక్టోబర్) 24న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్ర ప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని... అక్టోబర్ 26 నాటికి ఈ అల్పపీడనం కాస్త వాయుగుండంగా మారే అవకాశం ఉందని %ఘ్రూా–ణహీూ% హెచ్చరించింది. దీని ప్రభావంతో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలుంటాయని ... ప్రజలు అలర్ట్ గా ఉండాలని వాతావరణ శాఖ ముందుగానే అలర్ట్ చేస్తోంది..

నైరుతి రుతుపవనాలు దేశాన్ని వీడాయి.ఈశాన్య రుతుపవనాల ఎంటర్ అయ్యాయి.వీటి ప్రభావంతో శనివారం (అక్టోబర్ 18) నెల్లూరు,చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెట్లు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని సూచించింది..

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో కూడా నేడు అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది. మిగతా జిల్లాల్లో కూడా కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇక దక్షిణ కోస్తా తీరం వెంబడి 35–55కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని%ొూ% ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది.తెలంగాణలో నేడు (అక్టోబర్ 18, శనివారం) వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురు గాలులు,పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది..

రేపు (అక్టోబర్ 19, ఆదివారం) భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్ ,



వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట , జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం..

ఇక శీతాకాలం విషయాలని వస్తే తెలంగాణ జిల్లాలతో పాటు రాజధాని హైదరాబాద్ లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. హయత్ నగర్ లో 19, పటాన్ చెరు ఈక్రిశాట్ లో 19.2 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక బేగంపేట ఎయిర్ పోర్ట్ వద్ద 21.4, రాజేంద్రనగర్ లో 21, హకీంపేటలో 21.6 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యల్పంగా మెదక్ లో 18.8 డిగ్రీ సెల్సియస్... మిగతా జిల్లాల్లో 20 నుండి 25 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు ఉన్నాయి.

# 3 వేలు ఇస్తే ఆవు ఆరోగ్యం చూస్తా

**-వెటర్నరీ ఉద్యోగి వెంకటరమణ-వెటర్నరీ డాక్టర్ తీరు పై మండిపడ్డ రైతు చిరంజీవి**

బైరెడ్డిపల్లి:గరుడదాత్రి, అక్టోబర్18:



బైరెడ్డిపల్లి మండలంలోని గొల్లచీమనపల్లి కి చెందిన రైతు చిరంజీవి కు చెప్పుకోలేని సమస్య ఎదురుపడ్డది.అతని ఇంటి వద్ద ఉన్న పశువుకు అనారోగ్య%శీ% భారీనా పడ్డది. ప్రసవ నొప్పులతో బాధ పడుతున్న తీరు ను గమనించి గోపాల మిత్రాకు సమచారం ఇచ్చాడు. అతను స్పందించక పట్టు లేని వైద్యున్ని పంపించడం, పశువుకు మరింత అనారోగ్యానికి గురి చేయడం జరిగింది. వెంటనే లక్కనపల్లి వేటర్నరీ ఉద్యోగి వెంకటరమణ కు సమాచారం చెప్పి రమ్మంటే డబ్బులు డిమాండ్ చేసాడు.డబ్బులు ఇస్తే వైద్యం లేకుంటే లేదని ఖరా ఖండిగా చెప్పాడు. బాధితుడు నెలకొన్న సమస్యను సంబంధిత మండల అధికారి,జిల్లా అధికారులకు సమచారం ఇచ్చారు.లేఖలు ద్వారా ఉన్నతాధికారులకు తన గోడును విన్న వించుకొన్నాడు. వెంకటరమణ పై చర్యలు తీసుకోమని పై అధికారులు చెప్పిన మండల పశు వైద్యాధికారి వెంకటసాయి ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు వాపోతున్నాడు.నోరు లేని జీవాలకు న్యాయం చేయలేని వాడు ఇంకేమి న్యాయం చేస్తాడని శనివారం ఆంధ్ర నాడు తెలుగు దిన పత్రిక ను కలిసి తన గోడును విన్న వించుకొన్నాడు. రూ.3 వేలు ఇస్తే ఆవు ఆరోగ్యం చూస్తామని కుటుంభ సభ్యులను కలవర పెట్టాడు.వెంకటరమణ ఎక్కడ వెళ్లిన డబ్బులు అధిక మొత్తంలో వసూల్ చేస్తాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# వ్యాసరచన పోటీలలో ప్రతిభ ఘనపరిచిన సింగిరిగుంట బాలుడు

చౌడేపల్లి అక్టోబర్ 18 గరుడ దాత్రి న్యూస్



అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో చౌడేపల్లి మండలానికి చెందిన విద్యార్థి ప్రతిభను కనబరిచాడు మండలంలోనిసింగరి గుంటకు చెందిన బాల కుమార్ కుమారుడు శివశంకర వరప్రసాద్ సదుంవద్ద గల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు ఈ క్రమంలో అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో వ్యాసరచనపోటీలు నిర్వహించారు అందులో పాల్గొన్న శివశంకర వరప్రసాద్ మొదటి స్థానంలో నిలచాడు దీంతో ఉపాధ్యాయులు అతని ప్రోత్సాహక బహుమతి ప్రశంసా పత్రాన్ని అందించి ఆశీర్వదించారు చిన్నతనం నుంచి ప్రతి అంశాలలో ప్రతిభను కనపరుస్తున్న విద్యార్థిని పలువురు అభినందించారు

# పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

### 111 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ 85.50 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం-

18.10.2025.(గరుడదాత్రి )పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఎ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన సభలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 111 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 85.50 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా



నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ కార్మికులకు కిట్లు పంపిణీఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు రెండు జతల దుస్తులు, సామగ్రి గల కిట్లను మంత్రి



ఆనం పంపిణీ చేశారు. 125 మంది మున్సిపల్ వర్కర్లకు ఆరు లక్షల విలువైన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు

### - విద్యార్థులు ర్యాగింగ్ చర్యలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోకండి

### - విద్యార్థులుపట్టుదలతో చదివి క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే తల్లిదండ్రుల ఆశయం

### - పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర, ఎస్ఐ రాజశేఖర్



నారాయణవనం అక్టోబర్ 18 (గరుడధాత్రి న్యూస్) పుత్తూరులోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల యందు యాంటి ర్యాగింగ్ పైన శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పుత్తూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ రాఘవేంద్ర, నారాయణవనం ఎస్సై రాజశేఖర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఎంతో ఆశతో ఇంజనీరింగ్ లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం పరితపిస్తున్నారని ఆ విషయాన్ని విద్యార్థులు దృష్టిలో పెట్టుకొని చక్కగా చదివి మంచి మార్కులతో పాసై ఉన్నత ఉద్యోగాలు తెచ్చుకోవాలని అన్నారు.



తమ భవిష్యత్తును మరిచి క్రమశిక్షణ లేకుండా ర్యాగింగ్ చర్యలకు పాల్పడుతున్నట్లయితే వారి జీవితాలు నాశనం అవుతాయని జైలు శిక్షతోపాటు జరిమానా కూడా చెల్లించవలసిన పరిణామాలును ఎదుర్కొంటారని తెలిపారు. విద్యార్థులందరూ సోదర భావంతో మెలగాలని ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థులందరూ టీనేజ్ లో ఉన్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్ చర్యలకు పాల్పడితే వారు కనీసం ఆరు నెలల నుండి పది సంవత్సరాల పాటు జైలు శిక్ష మరియు జరిమానా కట్టవలసి ఉంటుంది అని విద్యార్థులు తమ జీవితాన్ని క్రమశిక్షణతో విలువలతో కూడిన పట్టుదలను అవలంబిస్తే ఇలాంటి వాటి మీద ఫోకస్ ఉండాలని తెలిపారు. యుక్త వయసులో ఉన్న విద్యార్థిని విద్యార్థులు బైక్ రైడింగ్ వేగంగా నడుపుతూ ముగ్గురు పైన బైక్ పై ప్రయాణించడం వల్ల తమ జీవితాలతోపాటు యాక్సిడెంట్ గురైన వారి జీవితాలు కూడా పోతున్నాయని కాబట్టి విద్యార్థులు సంబంధించిన లైసెన్స్ మరియు హెల్మెట్ వాడి పరిమితమైన వేగంతో ప్రయాణిస్తే తప్పకుండా యాక్సిడెంట్ భారిన పడకుండా తమ జీవితాలతో పాటు మరొకరి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. అలాగే 2024, 2025 వ సంవత్సరంలో భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో ర్యాగింగ్ పాల్పడిన వారి గురించి వారికి పడిన శిక్ష గురించి వివరిస్తూ మీరు క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల మీ జీవితాలతోపాటు మీ తల్లిదండ్రుల ఆశయాలు సంతోషం దూరమవుతాయని కాబట్టి వాటి జోలికి పోకుండా మంచిగా చదివి ఉద్యోగాలు తెచ్చుకుని జీవితంలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర, నారాయణవనం ఎస్సై రాజశేఖర్, పుత్తూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ బాబు, ప్రిన్సిపాల్స్ మధు, జనార్దన్ రాజు హెచ్ ఓడి లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో... ఆర్టిఏ కమిషనర్,



శ్రీకాళహస్తి అక్టోబర్,18 (గరుడ దాత్రీ న్యూస్): శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కు ఆర్టిఏ కమిషనర్ చావాలి సునీల్, కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి,ముందుగాఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి, అనంతరం వారికి అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటుచేశారు,ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్ఓరవి, డిప్యూటీ తాసిల్దార్ అనిల్, వీఆర్వో, కుమార్ పాల్గొన్నారు.

## కత్తిరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బీరువా వితరణ:

కార్వేటినగరం (గరుడ దాత్రి): కార్వేటి నగరం మండలం కత్తిరపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కత్తిరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1983/84 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలకు బీరువాను శనివారం ప్రధానోపాధ్యాయులు చెంగల్ రాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోహన్ భాస్కర్ కృష్ణమూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుణ్య సముద్రంలో పల్లెనిద్ర





తవణంపల్లి అక్టోబర్ 18 గరుడ థాత్రి న్యూస్

తవణంపల్లి మండలం పుణ్య సముద్రం గ్రామంలో చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తవణంపల్లి ఎస్సై చిరంజీవి పుణ్యసుముద్రం సర్పంచ్ ఆధ్వర్యంలో.గ్రామ ప్రజలతో చట్టాలపై అవగాహన కల్పించారు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకి పాల్పడకూడదని మైనర్ పిల్లలు వాహనాలు నడప రాదని అలా నడిపిన ఎడల చట్ట రీత్యా నేరమని తెలియజేశారు అంతేకాకుండా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించా లన్నారు ప్రస్తుతం మనకు దీపావళి పండుగ వస్తున్న తరుణంలో టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు పుణ్యసముద్ర గ్రామం కాణిపాకానికి కూతవేటు దూరంలో ఉన్నందున అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరించితె పోలీసులకు తెలియజేయాలని తెలిపారుయువకులు చదువుపై దృష్టి సారించి మంచి మార్గంలో నడవాలి అన్నారు చెడు అలవాట్లకు బానిస కాకూడదని ఎస్సై చిరంజీవితెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ముని వేలుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాల మైదానంలో చెట్లు నాటే కార్యక్రమం,

శ్రీకాళహస్తి అక్టోబర్ 18 (గరుడ దాత్రీ న్యూస్): పట్టణ మునిసిపాలిటీ కమిషనర్ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం నందు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుర్రప్ప శెట్టి, డీవీ నారాయణ, కిట్టు,ఆర్ముగం, సాజిద్, సతీష్, రమణయ్య, పురపాలక సంఘం అధికారులు పాల్గొన్నారు,



# ప్రజలు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలి,

### ప్రతి కుటుంబంలో ఆనంద వెలుగులు నెలకొనాలి- సీఐ సత్యనారాయణ, ఎస్సై రమేష్ బాబు



రామసముద్రం:-(గరుడ ధాత్రి)

ప్రజలు ఆనందంగా దీపావళిని జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో దీపావళి వెలుగులు వెలగాలని సీఐ సత్యనారాయణ తెలియజేశారు. శనివారం పోలీస్ స్టేషన్ సందర్శించి పలు రికార్డ్ లను పరిశీలించారు.దీపావళి టపాసుల ముల్ భాగల్ రోడ్డు లో ఉన్న దుకాణాన్నిపరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టపాసులు దుకాణదారులు దుకాణాన్ని ఎల్ ఆకారం ఉండాలన్నారు అగ్నిమాపక, విద్యుత్ శాఖకు సంబందించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దుకాణం దగ్గర 200లీటర్లు సామర్థ్యం గల రెండు డ్రమ్ములు, ఇసుక బక్కెట్లు రెండు ఫైర్ ఎక్మింగ్ గిషర్లు ఉంచుకోవాలన్నారు. టపాసులు కొనుగోలు దారులకు వాహన పార్కింగ్ స్థలం దూరంగా ఏర్పాటు చేయాలని దుకాణ దారులకు తెలియజేసారు.దీపావళి సమయంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ఆనందంగా పండుగ జరుపుకోవాలని, అలాగే టపాసులు పేల్చే సమయంలో పిల్లలను జాగ్రత్తగా తల్లిదండ్రులు చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ దీపావళి జీవితాలలో అంధకారాన్ని పోగొట్టుకొని వెలుగుల్లో జీవించేలా ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు.ప్లాస్టిక్ లేదా ఇతర వ్యర్థాలను కాల్చడం వల్ల కాలుష్యం మరియు ప్రమాదాలు జరుగుతాయని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి పోలీస్ లకు పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. పటాకీలు కాచ్చేటప్పుడు అగ్నిప్రమాదం సంబవించినప్పుడు పోలీస్ వారికి లేదా ఫైర్ శాఖఅధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతిఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు



చౌడేపల్లి అక్టోబర్ 18 గరుడ దాత్రి న్యూస్

విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొని ఎలాంటి ప్రమాదం సంభవించకుండా పోయిన సంఘటన శనివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది కర్ణాటక రాష్ట్రం కోలార్ కు చెందిన కొందరు వ్యక్తులు బోయకొండ గంగమ్మను దర్శించుకుని కారులో తిరుగు ముఖం పట్టారు చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారి అట్లవారిపల్లి వద్ద గల ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొన్నది ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ఆపద జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు వాహనాలు ఈ మార్గంలో అతివేగంగా వెళుతుంటాయని స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



రామసముద్రం:-(గరుడ ధాత్రి)

స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రతి నెల శనివారం రోజున నిర్వహించాలని ప్రభుత్వఆదేశాలు మేరకు మండల కేంద్రంలో పంచాయతీ అధికారి మునిస్వామి నాయక్ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిస్వామి నాయక్,సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్ లో మానవహారం చేసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేసి దుకాణాలకు వెళ్లి ప్లాస్టిక్ నిర్మూలనపై దుకాణ యజమానులకు అవగాహన కల్పించి పారిశుద్ధ పనులు పరిశీలించారు. సచివాలయ ఆవరణలో శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునిస్వామి నాయక్, గనిత, సరస్వతి, అరుణ, మురళి, రాము, సౌజన్య, జోష్న, ఉపాధ్యాయులు నారాయణ స్వామి, భాస్కర్,విద్యార్థులు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ క్రీడలలో నరహరి పేట జడ్పీ హైస్కూల్ ప్లస్ విద్యార్థుల విజయకేతనం...



గుడిపాల,అక్టోబరు 18 (గరుడదాత్రి

నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల నందు ఈనెల 17వ తేదీన స్కూల్ గేమ్స్ క్రీడల నందు నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు జిల్లాస్థాయిలో జరిగిన కుస్తీ పోటీల నందు నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు అండర్ 17 45కేజీల నందు పదవ తరగతి చదివిన మహాలక్ష్మి మొదటి స్థానం అండర్19 75కేజీల విభాగంలో ఇంటర్మీడియట్ విద్యార్థిని శరణ్య బాలుర విభాగంలో అండర్ 17 నందు 47 కేజీల విభాగంలో 10వ తరగతి విద్యార్థి గోవర్ధనగిరి మొదటి స్థానం బాలుర అండర్ 17 నందు 71 కేజీ విభాగంలో పదవ తరగతి ప్రకాష్ మొదటి స్థానం అండర్ 17 80 కేజీల విభాగంలో పదవ తరగతి జైచంద్ర మొదటి స్థానం రోమన్ బాలుర విభాగంలో అండర్ 17 నందు 60 కేజీల విభాగంలో 10వ తరగతికి చెందిన పురుషోత్తం మొదటి స్థానం అండర్ 19 నందు 60 కేజీల విభాగంలో పదవ తరగతి చైతన్య ప్రసాద్ మొదటి స్థానం అదేవిధంగా తొమ్మిదో పాల్యం పాఠశాలలో జరిగిన క్రీడలలో అండర్ 14 విభాగం నందు 8వ తరగతి విద్యార్థి సతీష్ రెండవ స్థానం అండర్ 17 బాలుర విభాగంలో 10వ తరగతి సంతోష్ రెండవ స్థానం అంటారు 19 బాలుర విభాగంలో 10వ తరగతి విద్యార్థిని భార్గవి రెండో స్థానం సాధించినట్లు పాఠశాల హెచ్ఎం దుర్వాసులు తెలిపారు ఈ సందర్భంగా వారిని హెచ్ఎం పాఠశాల సిబ్బంది అభినందించారు

ఫోటో రైట్ అప్... గుడిపాల01.. క్రీడలలో విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

